
poetry
గాజునది
శిలాలోలిత

# గాజునది
# శిలాలోలిత

**శిలాలోలిత:** 1958 జూలై 12న పుట్టిన శిలాలోలిత అసలు పేరు పి.లక్ష్మి. పుట్టింది, పెరిగింది హైదరాబాద్‌కు సమీపంలోని శంషాబాద్‌లో. తండ్రిగారు కీ.శే.పి.రామిరెడ్డి హిందీపండిట్‌గా హైదరాబాద్ పరిసరాల్లోనే ఉద్యోగ బాధ్యతలు నిర్వహించడం వల్ల నింబోలి అడ్డ, మలక్‌పేటలలో బాల్యమంతా గడిచింది.

తెలుగు సాహిత్యంలో ఎం.ఏ, ఎం.ఫిల్, పిహెచ్‌డిలు పూర్తి చేసి ప్రస్తుతం తెలుగు అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. 'పంజరాన్నీ నేనే పక్షినీనేనే' (1999), 'ఎంతెంత దూరం' (2005) కవితా సంపుటులు వెలువ రించారు. 'కవయిత్రుల కవిత్వంలో స్త్రీ మనోభావాలు' (1993), 'తెలుగు కవయిత్రుల కవితా మార్గం' (2005), నారి సారించి (2006) పరిశోధనా గ్రంథాలు విమర్శకుల మన్ననలు పొందడమే కాక, పలు విశ్వ విద్యాలయాల్లో రిఫరెన్స్ గ్రంథాలుగా ఎన్నుకోబడ్డాయి.

విజేత, భూమిక, మానవి వంటి సాహిత్య పత్రికల్లో కాలమిస్ట్‌గా తనదైన ముద్రను ఏర్పరుచుకున్నారు. అనేక పుస్తకాలకు సంపాదకత్వ బాధ్యతను వహించడమేకాక, 'భూమిక' స్త్రీవాద పత్రికకు కొన్నేళ్లపాటు సహ సంపాదకులుగా ఉన్నారు. కవిత్వం, వచన ప్రక్రియలో తనదైన ముద్రను ఏర్పరుచుకున్నారు.

తెలుగు విశ్వవిద్యాలయ కీర్తి పురస్కారం, రమ్యభారతి పురస్కారం, హృదయభారతి అవార్డు. ద్వానాశాస్త్రి – ఉత్తమ సిద్ధాంత గ్రంథం పురస్కారం వంటివి అందుకున్నారు. 2008 సంవత్సరం ఆకాశవాణి జాతీయకవిగా ఎన్నుకోబడి భువనేశ్వర్‌లో తన కవిత 'లోగిలి బయట'ను వినిపించారు.

బాల్యం నుంచి అనేక ఒడిదుడుకుల నడుమ, ఒత్తిళ్ల నడుమ సాహితీవేత్తగా ఎదగడం శిలాలోలిత సాధించిన సాఫల్యం.

# గాజునది

కవిత్వం



శిలాలోలిత

**GAJUNADI**
Anthology of Poems
by **Shilalolitha**
Mobile: +91 9391338676
e-mail: kavishilalolitha@gmail.com
July 2013

**Address:**

'Sufighar',
1-7-9/1/3, Chaitanyapuri,
Hyderabad-500 060

© Poet

**Cover Design :**
Akbar

**Layout by:**
Sampangi Mallesh
9705346103

**Composed by :**
Palapitta
040-27678430

**Printed at :**
Anupama Printers
126, Shantinagar, Hyderabad-28
Phone : 040 - 23391364

**Copies available at:**
Vishalandhra Book Houses
Prajasakthi Book Houses
Navodaya Book House, Kachiguda, Hyderabad.
Palapitta Books, Baghlingampalli, Hyderabad.

Price : **Rs.80/-**

**e-book available at www.kinige.com**

# అంకితం



ప్రాణమిత్రులు

కొండవీటి సత్యవతి, భూమిక ఎడిటర్
ఎన్.గీత, తహసీల్దార్



## ముందుచూపు...

ముందుమాటలు:


● విహంగమూ తానే, విహాయాసమూ తానే... : పసుపులేటి గీత

● కొనసాగింపు గొప్ప సుగుణం : గుడిపాటి

| | |
|---|---|
| 1. నీటి బొమ్మ | 23 |
| 2. హైదరాబాద్ నా మతం | 25 |
| 3. అజా లేని 'అజ్రా' చిరునవ్వు | 27 |
| 4. తెగిపడ్డ సీతాకోకల రెక్కలు | 29 |
| 5. గాజు ముక్కల వంతెన... | 33 |
| 6. కొత్త రెక్క | 35 |
| 7. మొగలిపువ్వా – నందివర్ధనం | 38 |
| 8. 'మానవహారం' | 42 |
| 9. కొత్త దేహపటం | 45 |
| 10. అనగనగా ఓ ఇల్లు... | 48 |
| 11. కాంతి + కాంతి = చీకటి | 50 |
| 12. చలన సూత్రాలు | 52 |
| 13. అమ్మకం ధర | 54 |
| 14. సమరభూమి | 55 |
| 15. వేలంపాటలో అక్షరకత్తె... తస్లీమా | 58 |
| 16. సముద్ర ఘోష | 63 |
| 17. ఋతువు | 64 |
| 18. ఇంటి ముత్యాలు | 65 |
| 19. కోల్పోయిన తర్వాత గానీ... | 68 |
| 20. పత్రహరితపు 'కాలరేఖ' | 71 |
| 21. వేణురాగపు పూలు | 72 |
| 22. మూన్నాళ్ళ ముచ్చట | 75 |
| 23. కన్నీటి చెలమలో నాన్న... | 76 |
| 24. సడిచేయకే గాలి... | 77 |
| 25. దీపూ | 79 |
| 26. ఆమె మరణం ఒక విరామమే! | 81 |

27. బాధార్ణవ గీతి 84
28. బాటసారి 86
29. ప్రేమరాహిత్యం 88
30. హాయి హాయిగా... 90
31. రోబోట్ 92
32. దేశం పిలుస్తుంది 93
33.సరిజోడు 97
34. మట్టి దుప్పటి 99
35. ప్రశ్నవంటి బాల్యం 101
36. బసవి 105
37. కొనసాగింపు 107
38. స్థిరీకృతరూపం 109
39. మనుషులు మాట్లాడుకోవడం లేదు 112
40. ఒడిపైన 115
41. రాయడమంటే... 116
42. వికసించే పూలు 117
43. కవిత్వం 121
44. ఐదు పొరలు 122
45. కవికాలం 125
46. తెలంగాణ విమోచన 127
47. 'మూడు' 130
48. అవి-నీతులు 132
49. ప్లాస్టిక్ మేటలు 135
50. భారతీవ్రత 137
51. చంద్రవంక 139





# నీటిబొమ్మ

సీసాలో తొణుకుతున్న నీళ్ళలా స్త్రీ
రూపం లేదు, స్థిరత్వమూ రానీరు
ఏ గాజు బీకరులో బంధింపబడినా
అదే జీవితమనుకుని సమాధానపడాలి
ప్రాణజలం ఆమె - జీవజలం ఆమె
ఏ రంగూ లేకున్నా -
ఆకాశపు రంగే తనదనుకునే నీల ప్రతిఫలనాలు
చీకట్లో నల్లరంగును పులుముకోవాలి
సమాజ యాసిడ్‌ను చల్లార్చే శక్తి ఆమె
ఇన్నాళ్ళూ నీటి చిత్రంలా ఒదిగిన ఆమె
తానే స్థిరీకృత రూపాన్ని ధరించింది.

ప్రేమే జీవితం కాదు
అసలు రంగును చూడగలగడమే మేధో లక్షణం
పెళ్ళే జీవితం కాదు
జీవితంలో ఒక భాగం మాత్రమే
భర్తే, ఆధిపత్యమే జీవనం కాదు
హింసను ఎదిరించడమే జీవ లక్షణం.

ఆత్మగౌరవపు మనోకాంతిలో
మనముందు ప్రభల్లా వెలుగుతున్న స్త్రీలు
క్రీస్తులా ధరిస్తున్న రకరకాల ముళ్ళ కిరీటాల్ని
పెరికి పారేసే చైతన్యపు తునకలు స్త్రీలు
ఇగోల, అహంకారాల మూల స్వభావాల్ని
ప్రశ్నించి, పరిశీలించి, పరిశోధించే మేధోజీవులు స్త్రీలు
ఒక్కటై, ఒక్కరై సమిష్టి చైతన్య దృక్పథమే
దిశానిర్దేశం చేసే ఆధునిక స్థితప్రజ్ఞులు స్త్రీలు
హిమాలయాలంత మానసిక శక్తితో
అనుభవాల ఇంధనంతో
బతుకుబాటలో పల్లేరుకాయలు ఏరి పారేసి
కొత్త బాటను సృష్టించుకున్న శిల్పులు స్త్రీలు
రాతినుండి పూలను సైతం వెలికి తీసిన సృష్టికర్తలు స్త్రీలు
సమసమాజంలో పురుషులతో సమానస్థితి కోసం
పోరాడి గెలిచిన వీర వనితలు –

*20 ఫిబ్రవరి 2010*
*(గాయాలే గేయాలైతే – తెలంగాణ కవయిత్రుల కవితా సంకలనం, 2010)*





# హైదరాబాద్ నా మతం

బోనాల్లో మైసమ్మ బొట్టులాంటి
బక్రీదులో నెత్తుటి బొట్టులాంటి
హిందూ ముస్లిం పార్సీ కాయస్థ
సిక్కు ఇసాయి కల నేతలాంటి హైదరాబాద్
మక్కామసీదులో పావురమై, ఆలయంలో రెపరెపలాడే జెండాయై
ఒకే రాగంలా, శరీరభాగంలా నిలిచింది.

ప్రేమకోసం నిలబడిన ప్రతీక భాగ్యనగరి.
పల్లెలన్నీ బోర్లించిన జాగీరుల్లా
పట్నం హంగుల్ని రంగుల్ని తొడుక్కుని మెరిసిపోతున్నా
హైదరాబాద్ 'హమారా షహర్'లా ఎప్పుడూ
నిజమైన పట్నంలా నిలబడింది.

చిన్నప్పుడు హైదరాబాద్ రోడ్లు
నెత్తురు మరకల్తో నిండిపోయిందని
దిగులు దిగులుగా నడుస్తున్నప్పుడుండేది
అప్పుడు తెలియనే లేదు అవన్నీ ఘుమఘుమలాడే పాన్ మరకలని.
నెత్తుటి మరకలా తలపించినా
హైదరాబాద్ ఆత్మనిండా ఆత్మీయతనే నింపుకుందని
తర్వాతే తెలిసింది

హైదరాబాద్ నాలుగు వందల ఏళ్ళు దాటిన
నా ముత్తాత తాత -

ఏనుగుల వీరస్వామయ్య యాత్రాచరిత్రలో
లోకేశ్వర్ 'సలాం హైదరాబాద్' బతుకు రస్తలో
హైదరాబాద్ అందమైన, పిడికిలెత్తిన బతుకు పత్రం.

నా బాల్యపు రంగు రంగుల పతంగి చాదర్‌ఘాట్, నింబోలి అడ్డా,
ఇసామియా బజార్, నాన్న చిటికెన వేలి ఆసరా లాంటి మోతీమార్కెట్
పూల పరిమళాల మొజంజాహి మార్కెట్,
నా చదువుల పలక సుల్తాన్‌బజార్, పుస్తకాల పందిరి అబిడ్స్, చప్పట్ల
అర్థం చెప్పిన గోల్కొండ, మనిషి మనిషికి మధ్య మమతల
వంతెనవేసిన పురానాపూల్, నయాపూల్, నాలుగు చేతుల ఆత్మీయ
హస్తం చార్‌మినార్, చార్‌కమాన్‌ల బతుకు దారులు, దయల దర్గాలూ
- వెరసి నా బాల్యం కనురెప్పల వెనుక నన్ను నడిపించే కల
హైదరాబాద్.

నన్నో మందిరాన్ని, మసీదుని, గురుద్వారాని, చర్చిని
ఎల్లమ్మ గుడిని చేసి మతాతీతంగా మార్చిన హైదరాబాద్
నా ఆధ్యాత్మిక గురువు.

ప్రపంచమంతా తిరిగినా, జేబులన్నీ తరిగినా
దొరకని నా హైదరాబాద్ బన్నూ, ఇరానీ చాయ్‌ల రుచి.
పరాటా, షోర్వా, బిర్యానీ, షీర్‌కుర్మా, తలావాగోష్
దాల్‌ఖానా - హైదరాబాద్ నన్నావరించే పరిమళం.

ఇప్పుడు నేను హిందువునూ, ముస్లిమును కాదు,
మరే మతమూ కాదు
'ఏకత్వపు హైదరాబాద్' నా మతం.

*(వార్త, 24 జూలై 2009)*

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1929**

* * *